Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
దశాబ్ది ఉత్సవాలు -2025
టీ మీడియా డిజిటల్
T MEDIA
10 ANNIVERSARY Celebration

సంపుటి : 8
సంచిక : 272
పేజీలు : 2
గురువారం 30.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## సీఎం రేవంత్‌ను కలవాలా..

- సెక్రటేరియట్‌లో ఫేక్ పోలీస్



**టీ మీడియా, ఏప్రిల్ 29, హైదరాబాద్ బ్యూరో:** సీఎం రేవంత్ రెడ్డిని కలవాలంటే నాకు మెసేజ్ చేయండి అంటూ పోలీస్ డ్రెస్సులో ఉన్న ఓ వ్యక్తి చేసిన వీడియోలు సోషల్‌మీడియాలో ఇటీవల వైరల్ అయ్యాయి. సచివాలయం ఎంట్రీ గేటు లోపల ఈ వీడియోలు చేయడంతో సంచలనంగా మారాయి. దీంతో ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిఖిల్ యాదవ్ అనే ఐడీతో ఉన్న అకౌంట్‌లో ఈ వీడియోలు ఉండటంతో అతను ఎవరా అని పోలీసులు ఆరా తీస్న?న్నారు. పాతబస్తీలో డ్రెస్ కొని సీఎం రేవంత్ రెడ్డిని కల్పిస్తానని, ఐపీఎల్ టికెట్లు ఇప్పిస్తానని నిఖిల్ వీడియోలు చేసినట్లు గుర్తించారు. అతనిపై ఏపీలో పలు పోలీస్ స్టేషన్లలో చీటింగ్ కేసులు నమోదైనట్లు సమాచారం. సెక్రటేరియట్లో భద్రతా లోపం అనేది ఇది మొదటిసారి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత డజన్ మంది దాకా ఇలా ఫేక్ ఐడెంటిటీతో సెక్రటేరియట్లోకి ఎంటర్ అయ్యారు. తాజాగా నిఖిల్ యాదవ్ కూడా ఇలాగే వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. దీనిపై తెలంగాణ సమాజం తీవ్ర విమర్శలు గుప్పిస్తుంది. ఇలాంటి చీటర్లు సెక్రటేరియట్‌లోకి చొరబడి.. ఏకంగా ముఖ్యమంత్రినే కల్పిస్తానని వీడియోలు పెడుతుంటూ నిఘా వర్గాలు చోద్యం చూస్తున్నాయని మండిపడుతుంది. సచివాలయం గేటు దాటి లోపలికి వెళ్లి రీల్స్ చేయడానికి అనుమతి ఇచ్చింది ఎవరు అని ప్రశ్నిస్తుంది.

# ముగిసిన చివరి విడత పోలింగ్




## భారీగా పోలింగ్- 91.41 శాతం నమోదు

- మే 4న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

**టీ మీడియా, ఏప్రిల్ 29, ఢిల్లీ బ్యూరో :** బంగాల్‌లో కొన్ని చోట్ల చెదురుముదురు ఘటనలు మినహా రెండో దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 89.99శాతం పోలింగ్ నమోదైంది. బంగాల్?లో 294 స్థానాలు ఉండగా ఏప్రిల్ 23న 152 నియోజకవర్గాల్లో పోలింగ్ ముగియగా బుధవారం 142 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో 1,448మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 3.21 కోట్ల మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని ఈవీఎంలో నిక్షిప్తం చేశారు. ఇందుకోసం 41వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. పలుచోట్ల ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. భవానీపుర్ నియోజవర్గంలో సీఎం మమతా బెనర్జీ ఓటు హక్కు వినియోగించున్నారు. టీఎంసీ ఎంపీలు మహువా మెయిత్రా, అభిషేక్ బెనర్జీ, బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండో దశలో పోటీ పడుతున్న కీలక అభ్యర్థుల్లో సీఎం దీదీ, ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఉన్నారు. భవానీపూర్ నియోజకవర్గంలో మమతపై సువేందు అధికారిని బీజేపీ పోటీకి నిలిపింది. భాత్ పాడా, రాణాఘాట్, కోల్?కతా ఉత్తర్, కోల్?కతా దక్షిణ్, రాశ్ బెహారీ, జాధవ్ పుర్, బాలీగంజ్?లు రెండో దశలో కీలకంగా ఉన్నాయి.

### అనేకచోట్ల హింస, ఆస్తుల ధ్వంసం

బంగాల్‌లో తుదిదశ పోలింగ్ సందర్భంగా పలు చోట్ల ఘర్షణలు చెలరేగాయి. అనేకచోట్ల హింస, ఆస్తుల ధ్వంసం వంటి ఘటనలు జరిగాయి. చాప్రా, శాంతిపూర్, నిమ్తలా, భాంగర్ తదితర ప్రాంతాల్లో




హింసాత్మక ఘటనలు జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. చాప్రాలో ఉన్న బూత్ నంబర్ 53లో బీజేపీ ఏజెంట్ మోషారెఫ్ మీర్‌పై దాడి జరిగింది. వెంటనే అతడిని సమీప ఆస్పత్రికి తరలించారు. అధికార కి చెందిన దుండగులు తమ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేశారని బీజేపీ నేతలు ఆరోపించారు. ఈ ఆరోపణలను టీఎంసీ ఖండించింది. అటు హావ్‌డా జిల్లా బల్లి ప్రాంతంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించింది. దీని వల్ల అక్కడున్న వారి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి అది కాస్తా ఘర్షణకు దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. ఘర్షణను అదుపు చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నాయి. ఓటింగ్ సందర్భంగా హుగ్లీ జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. నకిలీ పోలింగ్ ఏజెంట్లను నియమించారన్న ఆరోపణలతో ›వీజ, ×ాఖీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. పోలీసులు జోక్యం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

### పలు పోలింగ్ బూత్‌ల్లో ఓట్లు ట్యాంపరింగ్ జరిగినట్లు ఆరోపణలు

బంగాల్ సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కంచుకోటైన డైమండ్ హార్బర్‌లోని ఫల్తా నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌లలో ఓట్లు ట్యాంపరింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఫల్తా నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌ల్లో కమలం గుర్తు కనిపించకుండా చేసి, ఓటేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని బీజేపీ ఆరోపించింది. ఓటింగ్ యంత్రంలో కమలం గుర్తు దగ్గర ఉన్న బటన్‌ను వినియోగించకుండా దానిని టేప్‌తో కప్పి ఉంచినట్లు దీఫీ బంగాల్ కో-ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పలు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ఘటనలు జరిగిన అన్ని బూత్‌ల్లో తక్షణమే రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన బంగాల్ ఎన్నికల కమిషనర్ పోలింగ్ బూత్‌ల్లో బటన్ల ట్యాంపరింగ్‌పై వచ్చిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అవి నిజమని తేలితే ప్రభావిత బూత్‌ల్లో తిరిగి పోలింగ్ నిర్వహిస్తామన్నారు.

## అండమాన్‌లో- పర్యావరణ నాశనం

- రూ.లక్షల కోట్ల దోపిడి: రాహుల్ గాంధీ
- ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



**టీ మీడియా, ఏప్రిల్ 29, విజయపురం :** అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ ఎత్తున భూకబ్జా, పర్యావరణ విధ్వంసం, పరిపాలనా అవినీతి జరుగుతోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. స్థానిక ఆదివాసీలు, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. వలసదారులకు, గిరిజనులకు సరైన పరిహారం అందడం లేదని అన్నారు. విజయపురంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "మీ భూములను మీ నుంచి తీసుకుని అదానీ వంటి పెద్ద వ్యాపారవేత్తలకు ఇస్తున్నారు. ఇక్కడ అటవీ హక్కుల చట్టం అమలు కావడం లేదు. వలసదారులకు, గిరిజనులకు సరైన పరిహారం అందడం లేదు. నిశ్శబ్దంగా భారతదేశ వారసత్వాన్ని దోచుకుంటున్నారు" అని ఆరోపించారు. అండమాన్ నికోబార్ ప్రజల సమస్యలను దేశ ప్రజలకు తెలియజేస్తామని, వారి హక్కులను కాపాడేందుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

### అక్కడ నీటి సమస్య కూడా

అండమాన్‌లో పరిపాలనాపరమైన సమస్యలు ఉన్నాయని ఆరోపిస్తూ, నీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే లెఫ్టినెంట్ గవర్నర్ వైపు నుంచి అవినీతి పెరిగిపోయిందని విమర్శించారు. "ఇక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ రాజులా వ్యవహరిస్తున్నారు. తనకు నచ్చినట్లు చేస్తున్నారు. ఆయన తన ఇల్లు, కార్యాలయానికి 'లోక్ భవన్' అని పేరు పెట్టుకున్నా, ప్రజలను కలవరు. ప్రజల మాట వినాలి, గౌరవించాలి. ఇది నియంతృత్వం కాదు" అని అన్నారు.

### నిరాశ్రయులవుతున్న స్థానిక ప్రజలు

మరోవైపు గ్రేట్ నికోబార్‌లో కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల భారీ స్థాయిలో పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, స్థానిక ప్రజలు నిరాశ్రయులవుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ప్రాజెక్టును దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా జరుగుతున్న "అతిపెద్ద కుంభకోణాలలో" ఒకటిగా ఆయన అభివర్ణించారు.

### నికోబార్‌కు రాహుల్ పర్యటన

తాజాగా రాహుల్ గాంధీ గ్రేట్ నికోబార్‌ను సందర్శించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. అలాగే ఆ ప్రాజెక్టుల వల్ల అడవులు, ఆదివాసీ వర్గాలపై పడుతున్న ప్రభావం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "నేను ఈరోజు గ్రేట్ నికోబార్‌లో పర్యటించాను. నా జీవితంలో నేను చూసిన అత్యంత అద్భుతమైన అడవులు ఇవి. తరతరాల జ్ఞాపకాలను నిక్షిప్తం చేసుకున్న చెట్లు, ఎన్నో ఏళ్లుగా పెరిగిన అడవులు ఇవి. ఈ ద్వీపంలోని ప్రజలు- అటు ఆదివాసీలు, ఇటు స్థిరపడిన వారు ఎంతో మంచివారు. కానీ వారి హక్కులను దోచుకుంటున్నారు" అని పేర్కొన్నారు.

### గొడ్డలి వేటుకు సిద్ధంగా ఉన్న లక్షలాది చెట్లు

ప్రభుత్వం దీనిని 'ప్రాజెక్ట్' అని పిలుస్తోందని, కానీ వాస్తవానికి ఇది ప్రకృతి విధ్వంసమని అన్నారు. "ఇది గొడ్డలి వేటుకు సిద్ధంగా ఉన్న లక్షలాది చెట్లకు గుర్తు. 160 చదరపు కిలోమీటర్ల వర్షారణాన్ని నాశనం చేయనున్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా వారి నివాసాలను లాక్కుంటున్నారు" అని విమర్శించారు. "ఇది అభివృద్ధి కాదు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసం. గ్రేట్ నికోబార్‌లో జరుగుతున్నది మన కాలంలో దేశ సహజ సంపద, గిరిజన వారసత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న అతిపెద్ద కుంభకోణం. ఘోరమైన నేరం. ఇది ఆగాలి. భారతీయులు నిజాన్ని గుర్తిస్తే, దీన్ని ఆపడం సాధ్యమే" అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు

## తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల

- రిలీజ్ చేసిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు



**టి మీడియా, ఏప్రిల్ 29, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ నవీన్ నికోలస్‌లతో కలిసి ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తంగా 95.15 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికల్లో 96.26 శాతం, బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. 5,731 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 6 పాఠశాలల్లో 0 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం, అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 89.23 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం, ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. 95.15 శాతం ఉత్తీర్ణతబాలికల్లో 96.26 శాతం, బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత5,731 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30శాతం ఉత్తీర్ణత.అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 89.23 శాతం ఉత్తీర్ణత.సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10శాతం ఉత్తీర్ణత.తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత.ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత.ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం ఉత్తీర్ణత.ప్రభుత్వ పాఠశాలల్లో 86.18 శాతం ఉత్తీర్ణత.జడ్పీ పాఠశాలల్లో 93.53 శాతం ఉత్తీర్ణత.మోడల్ పాఠశాలల్లో 97.83 శాతం ఉత్తీర్ణత.కేజీబీవీ పాఠశాలల్లో 98 శాతం ఉత్తీర్ణత.ప్రైవేటు పాఠశాలాల్లో 95.81 శాతం ఉత్తీర్ణత.సున్నా శాతం ఉత్తీర్ణత సాధించిన ఆరు పాఠశాలలు ప్రైవేటువే.మొత్తం 2,065 జడ్పీ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత పదో తరగతి ఫలితాల్లో ములుగు తొలి స్థానంలో నిలవడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేసింది. జిల్లా యంత్రంగానికి, విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులక, విద్యార్థులకు సీతక్క అభినందనలు తెలిపింది.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో దాదాపు 99.1 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు.

### గతేడాది కంటే ఈ సారి ఫలితాల్లో మెరుగుదల

గతేడాది పదో తరగతి ఫలితాల్లో మొత్తం 92.78 శాతం మేర ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో అబ్బాయిలు 91.32 శాతం ఉండగా.. అమ్మాయిలు 94.78 శాతం మంది ఉన్నారు. ఈ ఏడాది గరిష్ఠంగా 95.15 శాతం మంది విద్యార్థులు పాస్ అయ్యారు.గత పదేళ్లలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో టెన్త్ ఫలితాల్లో గరిష్ట ఉత్తీర్ణల నమోదైంది. ఏకంగా 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫెయిలైన వారికి జూన్ మొదటి వారంలో సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయి.

## బంగాల్ అధికార పీఠం బీజేపీకే

- మమతాకు భంగపాటు- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

**టీ మీడియా, ఏప్రిల్ 29, ఢిల్లీ బ్యూరో :** బంగాల్ రాష్ట్రంలో అనూహ్యంగా బీజేపీ గెలవబోతోందని పలు ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. బుధవారం బంగాల్ అసెంబ్లీ ఎన్నికల చివరి (రెండో) విడత పోలింగ్ ముగియడంతో, సాయంత్రం 6.30 గంటల నుంచి ఎగ్జిట్ పోల్స్ విడుదల ప్రక్రియ మొదలైంది. వివిధ మీడియా సంస్థలు, అధ్యయన సంస్థలు తమతమ ఎగ్జిట్ పోల్ ఫలితాలను ప్రకటించాయి. రాష్ట్రంలో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. చాణక్య స్ట్రాటజీస్ ప్రకారం బంగాల్‌లో ఈసారి బీజేపీకి 150-160 సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీకి 130-140 సీట్లు రావచ్చని అంచనా వేసింది. ఇతరత్రా పార్టీలకు 6 నుంచి 10 సీట్లు వచ్చే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన ఈ సంస్థలన్నీ బీజేపీ, టీఎంసీ మినహా ఇతర అన్ని పార్టీలకు(సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్) కలిపి సగటున 5 నుంచి 10లోపే సీట్లు వస్తాయని అంచనా వేయడం గమనార్హం.

### రెండో విడతలోనూ భారీ పోలింగ్

ఏప్రిల్ 23న తొలివిడతలో బంగాల్‌లోని 152 స్థానాల్లో పోలింగ్ జరిగింది. ఇక బుధవారం రోజు (ఏప్రిల్ 29న) రెండో విడతలో 142 స్థానాల్లో ఓటింగ్ జరిగింది. ఈ సీట్లన్నీ హౌడా, హుగ్లీ, ఉత్తర, దక్షిణ 24పరగణాలు వంటి కీలక జిల్లాల్లో ఉన్నాయి. తొలి విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 92శాతం ఓటింగ్ నమోదైంది. ఇక రెండో విడతలో బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికే పోలింగ్ శాతం 90కి చేరింది. అత్యధికంగా పూర్వ బర్ధమాన్ జిల్లాలో 92.46 శాతం, హుగ్లీ జిల్లాలో 90.34 శాతం, నాదియా జిల్లాలో 90.28 శాతం, హౌరాలో 89.44 శాతం, రెండో విడత పోల్ బరిలో నిలిచిన ప్రముఖ అభ్యర్థుల్లో విపక్ష నేత సువేందు అధికారి (బీజేపీ) మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టా చర్య, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ హత్యాచార బాధితురాలి తల్లి రత్న దేవ్‌నాథ్ (బీజేపీ) ఉన్నారు. మే 4న బంగాల్‌తో పాటు అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు.

## ట్రంప్ ముఖచిత్రం ఉన్న అమెరికా పాస్‌పోర్టులు

- త్వరలో విడుదల- ధ్రువీకరించిన అమెరికా విదేశాంగ శాఖ

**టీ మీడియా, ఏప్రిల్ 29, ఢిల్లీ బ్యూరో :** అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రత్యేక పాస్‌పోర్ట్‌లను విడుదల చేసేందుకు అగ్రరాజ్యం సిద్ధమైంది. ఈ ప్రత్యేక పాస్‌పోర్ట్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్? ఫొటో ఉండటం విశేషం. దీంతో జీవించి ఉన్న అమెరికా అధ్యక్షుడి చిత్రం పాస్‌పోర్ట్‌లో చోటు దక్కడం ఇదే తొలిసారి కానుంది. అయితే, ఈ పాస్‌పోర్ట్ రూపకల్పనపై గత కొన్ని నెలలుగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం. సోమవారం తుది ఆమోదం లభించడంతో జులై 4కు ముందు వాషింగ్టన్ డీసీ పాస్‌పోర్ట్ కార్యాలయంలో 25 వేల నుంచి 30 వేల వరకు పాస్‌పోర్ట్‌లు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

### అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలకు గుర్తుగా

అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలకు గుర్తుగా ప్రత్యేక డిజైన్‌తో ఈ




పాస్‌పోర్ట్‌లను రూపొందిస్తున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్? ఎక్స్? వేదికగా పేర్కొన్నారు. అయితే, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి మార్పు ఉండదని, ప్రస్తుతం ఉన్న అమెరికా పాస్‌పోర్ట్‌ల మాదిరిగానే అత్యాధునిక భద్రతా లక్షణాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈ పాస్‌పోర్టులకు ఎలాంటి అదనపు రుసుము ఉండదని విదేశాంగ వర్గాలు వెల్లడించాయి. అలాగే, వాషింగ్టన్ కార్యాలయంలో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకునే వారికి స్మారక పాస్‌పోర్ట్ ప్రామాణిక పత్రంగా ఉంటుంది. అయితే ప్రామాణిక పాస్‌పోర్ట్ కావాలనుకునే వారు ఆన్‌లైన్‌లో లేదా వాషింగ్టన్ వెలుపల దరఖాస్తు చేసుకోవడం ద్వారా దానిని పొందవచ్చని అధికారులు తెలిపారు. మరోవైపు, ఈ పాస్‌పోర్టులు విడుదల చేయనున్న విషయాన్ని వైట్‌హౌస్ కూడా ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా అది పంచుకుంది. ఈ ప్రత్యేక పాస్‌పోర్ట్‌లో లోపలి పేజీలో ట్రంప్ చిత్రం, ఆయన సంతకం బంగారు రంగులో ముద్రించబడి ఉంది. అలాగే కవర్ విషయానికొస్తే, సాధారణ రూపకల్పనకు భిన్నంగా యునైటెడ్? స్టేట్స్? ఆఫ్? అమెరికా అనే పదాలు పైభాగంలో, అలాగే,ూఖుంంజూశీ అనే పదం దిగువ భాగంలో బంగారు అక్షరాలతో కనిపించనున్నాయి. ఇక, పాస్‌పోర్ట్ వెనుక భాగంలో 250 సంఖ్యతో కూడిన అమెరికా జెండా గుర్తు కూడా ఉంటుంది.

### ముఖ్య ఘట్టాలు ముద్రణ

ఇదిలా ఉండగా, అధికారంలో ఉన్న నాయకుల ఫొటోలతో పాస్‌పోర్టులు రూపొందించడం చాలా అరుదు. చాలా వరకు దేశాలు చారిత్రక దృశ్యాలు, ప్రకృతి చిత్రాలను ముద్రించేందుకు ఎక్కువ ఆసక్తిని చూపుతాయి. కానీ, ప్రస్తుతం యూఎస్ పాస్‌పోర్టులపై చరిత్రలోని ముఖ్య ఘట్టాలు, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వంటి చారిత్రక ప్రదేశాలు ముద్రించి ఉండటం విశేషం. ఈ నేపథ్యంలో ట్రంప్ చిత్రంతో పరిమితి సంఖ్యలో పలు పాస్‌పోర్టులను రూపొందించాలనుకోవడం గమనార్హం. ప్రస్తుతం అమెరికా పాస్‌పోర్ట్‌లలో మౌంట్ రష్మోర్ చిత్రంతో పాటు అమెరికా మాజీ అధ్యక్షులు జార్జ్? వాషింగ్టన్?, అబ్రహం లింకన్?, థామస్? జెఫర్?సన్?, చిత్రాలు కనిపిస్తాయి. కాగా, 250 స్వాతంత్ర్య వేడుకలకు గుర్తుగా ట్రంప్ ముఖచిత్రంతో స్మారక నాణెం రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కూడా ఇటీవల వార్తా కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత ట్రంప్ సంతకం ఉన్న కరెన్సీ నోట్లను విడుదల చేయనున్నట్లు ట్రెజరీశాఖ పేర్కొంది. దీంతో ఆ దేశ కరెన్సీ నోట్లపై సంతకం చేయబోయే తొలి అధ్యక్షుడిగా ట్రంప్ రికార్డు సృష్టించనున్నారు. మరోవైపు, ట్రంప్ పేరు, గుర్తింపును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఆయన బృందం పలు చర్యలు చేపడుతోందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే అమెరికా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీస్ భవనం, కెన్నెడీ సెంటర్ వంటి ప్రదేశాలకు ట్రంప్ పేరు అనుసంధానించే ప్రయత్నాలు జరిగినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. అయితే, కొత్త వైట్‌హౌస్ బాల్‌రూమ్, భారీ ఆర్చ్ నిర్మాణ ప్రతిపాదనలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

# మే 9న స్పెషల్ మెగా పాస్‌పోర్ట్ మేళా

- ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజ వెల్లడి

**టి మీడియా, ఏప్రిల్ 29, హైదరాబాద్ బ్యూరో :** సమ్మర్ హాలిడేస్‌లో విహార యాత్రలు, పై చదువులకు విదేశాలకు పయనమయ్యేందుకు విద్యార్థులు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పాస్‌పోర్ట్ అపాయింట్‌మెంట్లకు భారీగా డిమాండ్ ఏర్పడింది. దీనిని పరిగణనలోకి తీసుకొని మే 9వ తేదీన స్పెషల్ మెగా పాస్‌పోర్ట్ మేళా నిర్వహిస్తున్నట్టుగా సికింద్రాబాద్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం తెలిపింది. రాష్ట్రంలోని 5 పాస్‌పోర్ట్ కేంద్రాల్లో 4 వేల అపాయింట్‌మెంట్లు (స్లాట్లు) విడుదల చేసినట్లుగా రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్(ఆర్పీవో) జె.స్నేహజ మంగళవారం వెల్లడించారు. ఇందులో హైదరాబాద్ పరిధిలోని రాయదుర్గం, ఎంజీబీఎస్, బేగంపేట పాస్‌పోర్ట్ సర్వీస్ సెంటర్లలో 3,100, నిజామాబాద్, కరీంనగర్ పీఎస్‌కేల్లో 900 అపాయింట్ మెంట్లున్నాయి. ఇప్పటికే స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు సైతం ఈ పాస్‌పోర్ట్ మేళాలో భాగస్వామ్యం అవుతూ అపాయింట్‌మెంట్లను రీ షెడ్యూల్ చేసుకోవచ్చని స్నేహజ వివరించారు.

**కరీంనగర్ పీఎస్‌కేలో అపాయింట్‌మెంట్ల పెంపు**

కరీంనగర్‌లో పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మే 4వ తేదీ నుంచి ప్రస్తుతం ఉన్న 220 అపాయింట్‌మెంట్లను 400కు పెంచుతున్నామని ఆర్పీవో స్నేహజ తెలిపారు. దీంతో ప్రస్తుతం ఉన్న సాధారణ స్లాట్లు 160 నుంచి 310కి, తత్కాల్ 40 నుంచి 60కి, పీసీసీ 20 నుంచి 30కి పెరగనున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిత్యం 4,500 స్లాట్లు జారీ చేస్తుండగా వెరిఫికేషన్ ప్రక్రియను మినహాయించినట్లయితే తత్కాల్ పాస్‌పోర్ట్‌లు 2 రోజుల్లో, సాధారణ పాస్‌పోర్ట్ ఏడు రోజుల్లో చేతికి అందుతుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఒకే రోజులో పాస్‌పోర్ట్ ప్రక్రియ పూర్తి చేసి అందిస్తున్నామని స్నేహజ పేర్కొన్నారు. వీరికి పోస్ట్ పోలీస్ వెరిఫికేషన్ ఉంటుందని వివరించారు. తత్కాల్‌లో పాస్‌పోర్ట్ తీసుకున్నవారు పోస్ట్ పోలీస్ వెరిఫికేషన్ తర్వాతే ప్రయాణాలు బుక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమ, మంగళ, శుక్రవారాల్లో నిర్వహించే గ్రీవెన్స్ ద్వారా 250 వరకు ఆన్‌లైన్ ఎంక్వైరీ అపాయింట్‌మెంట్ల ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆమె వివరించారు. ప్రతి గురువారం నేరుగా పాస్?పోర్టు కార్యాలయానికి వచ్చే 800–1000 దరఖాస్తుదారుల సమస్యలు తీరుస్తున్నామని స్నేహజ అన్నారు.

**రెన్యువల్‌లో ఇబ్బందులు ఎదురైతే**

పాస్‌పోర్ట్ రెన్యువల్ చేసే సమయంలో పాత పాస్‌పోర్ట్? ఎంటర్ చేయడం కీలకమని స్నేహజ తెలిపారు. ఏళ్ల క్రితం పాస్‌పోర్ట్ తీసుకుని ఆ నంబరు దొరక్కపోవడంతో దరఖాస్తుదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. వీరంతా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకొని పాస్‌పోర్ట్ కార్యాలయానికి వెళ్లి అధికారులను సంప్రదించాలని సూచించారు. అక్కడ వివరాలు పరిశీలించి పాత నంబరును దరఖాస్తుదారుడికి పాస్‌పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తెలియజేస్తారన్నారు. పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నవారు వెరిఫికేషన్ సమయంలో లాస్ట్ సర్టిఫికెట్ చూపించాల్సి ఉంటుందన్నారు. పాస్‌పోర్ట్‌పై ఏవైనా సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారానికి సంబంధించి దరఖాస్తుదారులు **rpo.hyderabad@cpo.gov.in** లో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు **040 27715115, 27715333** నంబర్లలో సంప్రదించవచ్చని స్నేహజ సూచించారు.

# తగ్గుముఖం పట్టిన ఇంధన కొరత సమస్య

**-సాధారణ స్థితికి వస్తోన్న బంకుల వద్ద రద్దీ**



**టీ మీడియా, ఏప్రిల్ 29, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ సరఫరా మెరుగుపడింది. గత కొద్దిరోజులుగా ఏర్పడిన ఇంధన కొరత సమస్య క్రమంగా తగ్గుముఖం పట్టి, బంకుల వద్ద రద్దీ కూడా సాధారణ స్థితికి వస్తోంది. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,345 బంకుల్లో 47 మినహా అన్నింటా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయి. కంపెనీల నుంచి బంకులకు 3,714 కిలోలీటర్లు (ఒక కిలోలీటర్ అంటే 1,000 లీటర్లు) పెట్రోల్, 7,107 కిలోలీటర్ల డీజిల్‌ను పంపారు. బంకుల ద్వారా ఈ రోజు వాహనదారులకు 1,168 కిలోలీటర్ల పెట్రోల్, 2,086 కిలోలీటర్ల డీజిల్ పంపిణీ చేశారు. పశ్చిమగోదావరి, కడప, తిరుపతి జిల్లాల్లో మాత్రమే 10కి పైగా బంకుల్లో నోస్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. ఈ 3 జిల్లాల్లో మూతపడిన బంకులకు స్టాక్ సరఫరా కోసం అధికారులు చర్యలు చేపట్టారు. విశాఖ, అనకాపల్లి, పోలవరం, గుంటూరు జిల్లాల్లోని అన్ని బంకుల్లో స్టాక్ ఉంది. ఇతర జిల్లాల్లో అక్కడక్కడ ఒకటి, రెండు బంకుల్లో మాత్రమే నోస్టాక్ బోర్డులు పెట్టారని సంబంధిత అధికారులు వెల్లడించారు.

పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి

అదే విధంగా కర్నూలులో పెట్రోల్, డీజిల్ పరిస్థితులు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి చేరుకున్నాయి. గత కొన్ని రోజుల నుంచి డీజిల్, పెట్రోల్ కొరతతో ఇబ్బందులు పడిన వాహనదారులు ప్రస్తుతం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పెట్రోల్ బంకుల వద్ద సాధారణ స్థితి నెలకొని ఉంది. అధికారులు చేపట్టిన చర్యల భాగంగా సమస్య సద్దుమణిగిందని స్థానికులు తెలిపారు. రాష్ట్రంలో డీజిల్ ఇబ్బందులపై వైఎస్సార్సీపీ నేతలు వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నాయని మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగిపోతాయని, సరఫరాలో కొరత ఏర్పడుతుందంటూ చేస్తున్న ప్రచారాలను మంత్రి ఖండించారు. రానున్న రెండు రోజుల్లో సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందని మంత్రి చెప్పారు. సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల లోటు



- ఫ్యాన్లు, ఏసీల కొరతతో తీవ్ర ఇ
- ఉన్నవి కూడా పనిచేయని దుస్థితి

**టీ మీడియా, ఏప్రిల్ 29, విజయవాడ :** ఎండలు మండుతున్నాయి. ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చేరిన వారిని అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రోగులకు సరిపడా ఫ్యాన్లు లేకపోవడం, ఉన్న ఫ్యాన్లు కూడా సక్రమంగా పని చేయకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణం. అనేక ఆసుపత్రుల్లోని ప్రత్యేక వార్డుల్లో ఏసీలు, ఫ్యాన్లు పని చేయడం లేదు. వేసవి కాలం మొదలవక ముందే ఈ పరికరాలను బాగు చేయించే విషయంలో అధికారులు చొరవ చూపకపోవడంతో రోగులు ఈ కష్టాలను భరించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

**ఇంటి నుంచే ఫ్యాన్లు తెచ్చుకుంటూ :**

విజయవాడ సూపర్ స్పెషాలిటీ వార్డులో గత రెండేళ్లుగా కేంద్ర ఏసీ వ్యవస్థ పనిచేయడం లేదు. మరమ్మతుల నిమిత్తం ఏసీ యూనిట్లను తొలగించడంతో, పైకప్పులో పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడ్డాయి. ప్రత్యామ్నాయంగా ఫ్యాన్లను ఏర్పాటు చేసినప్పటికీ, వాటి వల్ల పెద్దగా ఉపశమనం లభించడం లేదు. అంతేకాకుండా, ‷ా, దీ, జ బ్లాకుల్లోని వార్డుల్లో కూడా ఫ్యాన్ల సంఖ్య సరిపోవడం లేదు. ఫలితంగా, రోగులు తమ సొంత ఇళ్ల నుంచే ఫ్యాన్లను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విజయవాడ ++ఎలో చికిత్స కోసం చేరిన ఒక రోగికి వెలుకేటాయించిన పడక వద్ద గాలి, వెలుతురు సరిగా లేకపోవడంతో, వారు తీవ్రమైన ఉక్కపోతతో సతమతమవుతున్నారు. దీంతో వారు ఇంటి నుంచి ఒక ఫ్యాన్‌ను తెచ్చుకున్నారు.


**మండే ఎండల్లో అవస్థలు :** ఇక కాకినాడ జీజీహెచ్?లోనూ ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఈ ఆస్పత్రిలో 1020 పడకలు ఉండగా ఇన్? పేషెంట్లు వెయ్యి మంది ఉన్నారు. అలాగే అవుట్? పేషెంట్లు 7 వేల మంది వస్తుంటారు. ఇక్కడి అక్యూట్, శస్త్రచికిత్స, శ్వాసకోశ , గుండె సంబంధిత ఐసీయూలలో తగినంత ఎయిర్ కండిషనింగ్ సౌకర్యం లేదు. ప్రస్తుతం ఉన్న ఏసీ యూనిట్లు పాతబడిపోయాయి. అవి ఏమాత్రం చల్లదనాన్ని అందించలేకపోతున్నాయి. మరమ్మతుల నిమిత్తం కొన్ని యూనిట్లను తొలగించారు. లో ఉన్న నాలుగు ఏసీలలో రెండు పని చేయడం లేదు. నాలుగు ఏసీలకు గాను ఒకటి పని చేయడం లేదులలో ప్రతి విభాగంలోనూ మూడు ఏసీ యూనిట్లు ఉన్నప్పటికీ కేవలం ఒక్కో యూనిట్ మాత్రమే పని చేస్తోంది. సాధారణ వార్డులలో, కేవలం కొన్ని ఫ్యాన్లు మాత్రమే పని చేస్తున్నాయి. కొన్ని ఏసీ యూనిట్ల కండెన్సర్లను మార్చడం ద్వారా వాటిని సులభంగా బాగు చేయవచ్చు. అయినప్పటికీ ఆ దిశగా ఎటువంటి చొరవ కనిపించడం లేదు. ఇదిలావుంటే కనీసం రోగులు తాము సొంత ఫ్యాన్లు తెచ్చుకుంటామన్నా అధికారులు అంగీకరించడం లేదని వారు వాపోతున్నారు.

**4 నెలలుగా కొనసాగుతున్న ఇబ్బందులు**

తిరుపతి రుమా ఆసుపత్రిలో సెంట్రల్? ఏసీ సిస్టమ్? (జవత్‌త్మీఖ్రీ ‷ాజ ంఎర్వఎ) పాడైపోవడంతో తాత్కాలిక చర్యగా తొమ్మిది ఏసీ యూనిట్లను అమర్చారు. అవి కూడా నాలుగు నెలల క్రితమే పాడైపోయాయి. ‷ావీజ ‷ాజ వార్డులలోని రెండు ఏసీ యూనిట్లు కూడా పనిచేయకపోయినప్పటికీ, ప్రస్తుతం వాటి మరమ్మతులకు సంబంధించిన చర్యలు ప్రారంభించారు. ఓపీ విభాగం మందుల కౌంటర్ వద్ద తగినన్ని ఫ్యాన్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**30 ఏసీ యూనిట్లు నిరుపయోగంగా**

నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, ప్రసూతి వార్డు ×జఖలలో ఉన్న 30 ఏసీ యూనిట్లు ప్రస్తుతం పని చేయడం లేదు. గత మూడు నెలలుగా ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ప్రస్తుతం ఆసుపత్రి వద్ద మొత్తం 110 ఏసీ యూనిట్లు ఉన్నప్పటికీ, అధికారులు అదనంగా మరో 40 యూనిట్లు కావాలని కోరుతూ ఒక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, ఈ ప్రతిపాదన ఇంకా అమలులోకి రాలేదు. ప్రజలు అనేక రోగాలతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. మరోవైపు ఆస్పత్రుల్లో సౌకర్యాలు లేకపోవడం వల్ల వారి కష్టాలు మరింత రెట్టింపవుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ఫ్యాన్లు ఏర్పాటు చేస్తే తమకు కొంతవరకైనా ఊరట లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పది ఫలితాలలో పెబ్బేరు మోడల్ స్కూల్ ప్రభంజనం

**టీ మీడియా, ఏప్రిల్ 29,పెబ్బేరు:** పెబ్బేరు పట్టణంలోపదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన మోడల్ స్కూల్ పెబ్బేర్ తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ లో ఈరోజు ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో 100 ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో రికార్డ్ సృష్టించారు ఈ సంవత్సరం 96 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో రాయగా 96 మంది ఉత్తీర్ణులయ్యారు పూరు హర్షిత 577 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్ ను సాధించారు 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు మెహనాజ్ 535 మార్కులు పూరు భార్గవి 534 మార్కులు. బి శ్రీజ 531 మార్కులు జి హర్షిత 529 మార్కులు కె పూజ 528 మార్కులు బి హర్షిత 525 మార్కులు బి కావ్యామృత 520 మార్కులు సుమేరా తస్లీమ్ 514 మార్కులు సాధించారు బి హర్షిత ఇంగ్లీషులో 100కు 100 మార్కులు సాధించారు ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు 100 ఫలితాలతో అత్యధికంగా 577 మార్కులు సాధించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ ఫలితాలను సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు వారి తల్లితండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## అర్ధరాత్రి వస్త్ర దుకాణం దగ్ధం



**టీ మీడియా, 29, ఏప్రిల్ పెబ్బేరు :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రముఖ రాయల్ ఫ్యాషన్స్ లో మంగళవారం అర్ధరాత్రి (స్టాక్ పాయింట్) బట్టలు నిల్వ చేసే దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి అయితే రాత్రి వివాహవేడుకలలో బాగంగా బాణాసంచా కాల్చినప్పుడు నిప్పు రవ్వలు పేపర్ అట్టలపై పడటంతో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు దుకాణంలో ఎంతగా నష్టం జరిగిందో వివరాలు తెలియరావలసి ఉంది



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 29, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో నేరుగాపడతాయని చిన్నా రెడ్డి గారు అన్నారు, గ్రేడ్–ఏ రకం (సన్నాలు) ధాన్యం క్వింటాకు రూ. 2,389, సాధారణ రకం క్వింటాల్ కు రూ. 2,350 మద్దతు ధర ఇస్తామని, సన్నరకం ధాన్యం క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. వరి కొనుగోలు దగ్గర గన్ని బ్యాగులు కొరత లేకుండా చూసుకోవాలని నిర్వాహలకు సూచించారు. రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. రైతు పండించిన ప్రతి గింజను చివరి వరకు ప్రజా ప్రభుత్వం కొంటుంది అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ పృధ్వీనాథ్ రెడ్డి, గ్రామ రైతులు అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరి హత్యనిందితులను శిక్షించాలి

- సిఐటియు డిమాండ్




**టి మీడియా, ఏప్రిల్ 29, రైల్వే కోడూరు :** చిత్తూరు జిల్లా వీకోట విలేఖరి జగన్మోహన్ రెడ్డిని, అతి దారుణంగా కిరాతకంగా హత్య చేయడాన్ని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్. చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అత్యా సందర్భంగా అడ్డం వచ్చిన ప్రజాశక్తి విలేఖరి పైన కూడా హత్యా ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. వాకింగ్ సందర్భంగా ఈ హత్య జరగడం దారుణం అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధి నాలుగో స్థలమైన పత్రికా విలేకరుల పైన, దాడులు హత్యలు చేయడం, పట్ల ఖండిస్తున్నట్లు చెప్పారు. హంతకులు, దాదాపు 20 పైగా, ఎర్ర సందనం, సంఘ విద్రోహశక్తుల కేసులు, ఉన్నట్లు చెబుతున్నారు. తక్షణం పోలీసులు హంతకులు ఎంతటి వారనైనా అరెస్ట్ చేసి, శిక్షించాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పురాతన కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## వివాహానికి మంగళసూత్రాన్ని అందజేసిన టి.ఎస్. నిర్మాణ సంస్థ అధినేత శ్రీ తిరుమల మహేష్






**టీ మీడియా, ఏప్రిల్ 29, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని నాయిబ్రాహ్మణ ఆడబిడ్డ వివాహ మహోత్సవానికి టి.ఎస్. నిర్మాణ సంస్థ అధినేత శ్రీ తిరుమల మహేష్ తన ఉదారతను చాటుకున్నారు. నాగవరం గ్రామానికి చెందిన నాయిబ్రాహ్మణ కులస్తులు సదుర్ల సత్యనారాయణ కుమార్తె మౌనిక (ప్రవళిక) వివాహానికి, శ్రీ తిరుమల మహేష్ తన సొంత ఖర్చుతో పవిత్ర మంగళసూత్రాన్ని (తాళిబొట్టు) కానుకగా అందజేశారు. వనపర్తి పట్టణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్ ఈ కార్యక్రమానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ కుటుంబానికి తోడ్పాటు అందించాలనే సదుద్దేశంతో, పిలవగానే స్పందించి మంగళసూత్రాన్ని అందజేసిన తిరుమల మహేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కుల బాంధవుల పట్ల మమకారంతో అండగా నిలుస్తున్న మహేష్ సేవలు ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్, జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, జిల్లా గౌరవాధ్యక్షుడుమాందాపూర్ కృష్ణయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు, ఉపాధ్యక్షుడు అశ్విని మంజు, బాంబే శివ, ప్రచార కార్యదర్శి విజయ్ కుమార్, అశ్విని రవి, అశ్విని రాజు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## పదో తరగతిలో విద్యార్థుల ప్రభంజనం



**టీ మీడియా, ఏప్రిల్ 29, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో గల 9 ప్రీ మెట్రిక్ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 7 సంక్షేమ వసతి గృహాల యందు 100% రిజల్ట్ సాధించడం జరిగింది. మిగిలిన రెండు వసతి గృహాల యందు 98% విజయం సాధించడం జరిగింది. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 130 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 128 మంది విద్యార్థులు పాసైనారు. ఇద్దరు విద్యార్థులు ఫెయిల్ అయినారు. జిల్లా మొత్తం బీసీ వసతి గృహాల యొక్క పాస్ పర్సంటేజీ 98.46100% ఫలితాలు సాధించినటువంటి వసతి గృహ సంక్షేమ అధికారులకు మరియు విద్యార్థులకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి ముజాహిద్ ఖాన్, సహాయ బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి ఆంజనేయులు అభినందించడం జరిగింది.

## పది ఫలితాల్లో మాంటిస్సోరి హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**టీ మీడియా ,ఏప్రిల్29, పెబ్బేరు :** పెబ్బేరు పట్టణంలోనీ మాంటిస్సోరీ హై స్కూల్ లో 2025 –26వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మాంటిస్సోరి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 566 మార్కులతో జి జయంతి పెబ్బేరు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి ర్యాంకు 565 మార్కులతో బి ప్రణీత పెబ్బేరు మండల ప్రైవేటు పాఠశాలల్లో రెండో ర్యాంకు సాధించడం విశేషం పాఠశాల నుంచి మొత్తం 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించారు 500 కు పైగా మార్కులు 10 మంది విద్యార్థులకు రావడం సంతోషించదగ్గ విషయం విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల పాఠశాల డైరెక్టర్ రాజేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే భవిష్యత్తులో కూడా అన్ని రకాల పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మంచి లక్ష్యాన్ని చేరుకోవాల్సిందిగా ఆయన ఆకాంక్షించారు

## పది ఫలితాలలో చాణక్య హై స్కూల్ ఘనవిజయం

**టీ మీడియా, ఏప్రిల్ 29, వనపర్తి బ్యూరో :** పదోతరగతి 2026 ఫలితాలలో చాణక్య హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. 577 మార్కులతో పి. మౌనిష రెడ్డి ప్రథమ స్థానం సాధించింది. 100 మంది విద్యార్థులు 500 మార్కుల పైగా సాధించారు. 24 మంది విద్యార్థులు 550 మార్కుల పైగా సాధించారు. 5 మంది విద్యార్థులు 570 మార్కుల పైగా సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

## నూతన వస్త్రాలు అందించిన ఎం ఐ ఎం పార్టీ అధ్యక్షుడు



**టీ మీడియా, ఏప్రిల్ 29 పెబ్బేరు :** పెబ్బేరు పట్టణంలోనీ 11వ వార్డుకు చెందిన భాగ్యమ్మ భర్త స్వామి కూతురి వివాహ మహోత్సవంలో పెబ్బేరు మండల ఎం ఐ ఎం పార్టీ అధ్యక్షుడు ఎం డి అఫ్రోజ్ నూతన వధువుకు పందిట్లో నూతన వస్త్రాలు అందించారు వధువు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు ఇలా ప్రతి పేదింటి ఆడపిల్లలకు సాయం చేయాలని కోరారు.



## గుజరాత్‌లో ఘోర రోడ్డుప్రమాదం

**-ఆరుగురు స్పాట్ డెడ్**

**టీ మీడియా, ఏప్రిల్ 29, గాంధీనగర్:** గుజరాత్‌లోని సబర్కాంత జిల్లాలోని హిమ్మత్‌నగర్ సమీపంలో ఉన్న జస్వంత్‌గఢ్ పాటియా వద్ద శ్యామ్లాజీ–అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించారు. ఒక ప్రైవేట్ బస్సు అతివేగంగా వెనుక నుండి కారును ఢీకొనడంతో అది పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. పోలీసుల కథనం ప్రకారం, ఈ ప్రమాదం చాలా తీవ్రంగా జరగడంతో కారు తీవ్రంగా దెబ్బతింది. కారులో ఉన్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు కూడా తీవ్రంగా గాయపడటంతో వారిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బస్సు వేగంగా వెళ్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ముందున్న కారును ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదం హైవేపై భయాందోళనలు సృష్టించడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, బాధితులకు సహాయం చేయడానికి ప్రయత్నించారు. ఆ వెంటనే పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. నుజ్జునుజ్జైన కారులోంచి మృతదేహాలను వెలికితీయడానికి సమయం పట్టింది. పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపి, కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాన్ని తెలుసుకునేందుకు దర్యాప్తు జరుగుతోంది. ఈ ఘటన రహదారి భద్రత, జాతీయ రహదారులపై నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.